క్లుప్తంగా

బార్ అసోసియేషన్ కార్యాలయానికి టీవీ వితరణ



టీవీ అందజేసిన వాసుదేవరావుతో న్యాయమూర్తులు, సభ్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళం బార్ అసోసియేషన్ సీనియర్ మెంబర్ గేదెల వాసుదేవరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం బార్ అసోసియేషన్ కార్యాలయానికి టెలివిజన్ బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, పలువురు న్యాయమూర్తులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

30 నుంచి రాజశ్యామల ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు రాజశ్యామల నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఒక ప్రకటనలో తెలిపారు. కుంకుమార్చనలు, రాజశ్యామల యంత్ర పూజలు, హోమాలు నిర్వహిస్తామని, భక్తులంతా పాల్గొనాలని కోరారు.

సర్పంచ్‌కు పరామర్శ



జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నేత పున్నాన పాపినాయుడు అనారోగ్యంతో బాధపడుతుండటంతో పార్టీ జిల్లా నాయకుడు పిన్నింటి సాయికుమార్, ఆబోతుల జగన్నాథం, రాయపురెడ్డి సూర్యనారాయణ, పాగిరి అప్పలనాయుడు పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పున్నాన అక్కలనాయుడు, టంకాల సత్యనారాయణ, గేదెల మల్లిబాబు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత అలవరుచుకోవాలి

శ్రీకాకుళం కల్చరల్: దైవభక్తి, ధార్మిక చింతన తగ్గడంతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవరుచుకోవాలని జంధ్యాల శరత్‌బాబు అన్నారు. నగరంలోని ఉపనిష్మందిరంలో ఆదివారం 'అమ్మ–నాన్న–గురువు–నేస్తం' అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. అనంతరం వక్తను మందిరం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎం.మోహనరావు, పతంజలి శాస్త్రి, కార్తికేయ శర్మ, విశ్వేశ్వరరావు, కామేశ్వరరావు, సనపల నారాయణమూర్తి, కె.బాబూరావు పాల్గొన్నారు.

మత్స్యకార ఎన్నికల్లో.. కూటమి కుట్రలు



కొవ్వాడ గ్రామంలో నిరసన తెలుపుతున్న మత్స్యకార సంఘ ఓటర్లు

- పాత జాబితాలో 50 మందికి పైగా సభ్యుల తొలగింపు
- కొత్తగా 100 మందికి పైగా సభ్యుల చేర్పు
- గుట్టుచప్పుడు కాకుండా చేశారంటున్న సంఘ సభ్యులు
- ఎన్నిక వాయిదా వేయాలని డిమాండ్

రణస్థలం: మండలంలోని కొవ్వాడ మత్స్యలేశం గ్రామ పంచాయతీకి చెందిన సాగర మత్స్యకార సహకార సంఘం ఎన్నికల్లో కూటమి నాయకులు కుట్రలకు తెరలేపారు. సంఘ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా తమకు అనుకూలంగా ఉన్న వారిని సభ్యులుగా చేర్పించుకోవడం, అనుకూలంగా లేని వారిని తొలగించే ప్రక్రియ చేపట్టేశారు. వచ్చే నెల 1న ఎన్నిక జరుగుతుందని ఆ గ్రామ సర్పంచ్‌కు, సభ్యులకు బయట వ్యక్తుల ద్వారా తెలిసిందే తప్ప అధికారుల నుంచి కనీసం సమాచారం గానీ, దండోరా గానీ, గ్రామ సచివాలయంలో నోటీస్ బోర్డులో గానీ పెట్టలేదని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నిక వాయిదా వేయాలని ఇటీవల కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో పాటు ఆదివారం సంఘ సభ్యులు(ఓటర్లు) ఆందోళన చేపట్టారు.

నిబంధనలకు తూట్లు..

గ్రామంలో చాలామంది సభ్యులు, మత్స్యకారులు బతుకు తెరువుకోసం గుజరాత్, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలకు వలస వెళ్లారు. సగానికి పైగా ఓటర్లకు ఎన్నికపై కనీస సమాచారం లేదు. వేట విరామ సమయమైన ఏప్రిల్ 15 తర్వాతే గ్రామానికి పూర్తిస్థాయిలోవలస మత్స్యకారులు వస్తారు. అప్పటి వరకు ఎన్నికలు వాయిదా వేయాలని సభ్యులు కోరుతున్నారు.

సొసైటీ రూల్స్‌కు తిలోదకాలు..

సొసైటీ ప్రెసిడెంట్ సూరాడ రాముడు ఇటీవల మృతిచెందారు. ఆ తర్వాత సంఘంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియడం లేదు. ఈ క్రమంలో ప్రెసిడెంట్ లేకుండా 50 మందిని పైచిలుకు ఓటర్లు తొలగించి కొత్తగా 100మందిని ఎలా చేర్పిస్తారని పలువురు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కో–ఆపరేటివ్ యాక్ట్ ప్రకారం ఎవరైనా వ్యక్తిని సొసైటీలో చేర్పించాలంటే కుల ధ్రువీకరణ పత్రం, చేపలు వేటకు వెళ్లే అర్హత ఉందా లేదా అని సంఘ సభ్యుడిగా ఉండడానికి మత్స్యశాఖ డీడీ, ఏడీ, రణస్థలం ఎఫ్‌డీఏకు దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత అధికారులు పరిశీలనకు వచ్చిన సభ్యత్వం కల్పించాల్సి ఉంది. తదుపరి ప్రతి సభ్యుడి వద్ద షేర్ ధనం రూ.110 జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంకులో జమ చేయాల్సి ఉంది. ఇవేవీ పాటించకుండానే అధికారులతో కుమ్మక్కై రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి కొత్త సభ్యులను చేర్పించడం, తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని పలువురు మండిపడుతున్నారు. నోటీస్ బోర్డులో పెట్టకుండా 50మందిని తొలగించడంతో ఆయా సభ్యుల కుటుంబాలు రోడ్డున పడతాయి. ఎందుకంటే ప్రమాదవశాత్తు ఏ ఒక్కరూ చనిపోయినా రూ.10లక్షలు మత్స్యకార బీమా అందే అవకాశం ఉండదని వారంతా ఆందోళన చెందుతున్నారు.

50 మందికి పైగా ఓటర్ల తొలగింపు..

కొవ్వాడ మత్స్యలేశం సొసైటీలో పాత జాబితా ప్రకారం 580 మంది సభ్యులు(ఓటర్లు) ఉండేవారు. కొత్త జాబితాలో జాబితా 665 మందికి పెరిగినట్లు సమాచారం. పాత జాబితాలో 50 మంది పైగా సభ్యులను రాజకీయ కక్షతో, కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా, కో–ఆపరేటివ్ రూల్స్ పాటించకుండా తీసివేశారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాయిదా వేయాలి



సాగర మత్స్యకార సంఘ ఎన్నికలు ఫిబ్రవరి 1న జరుగుతాయని సూచనప్రాయంగా తెలిసింది. వాస్తవంగా ఎక్కడా దండోరా వేయలేదు. నోటీస్ అంటించలేదు. సభ్యులు చేర్పులు, తొలగింపుల సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వలేదు. ఏకపక్షంగా కొందరు వ్యక్తులతో కలిసి అధికారులు ఎన్నికల జాబితాలో అవకతవకలకు పాల్పడ్డారు.

– అల్లిపల్లి రాముడు, మాజీ ఎంపీటీసీ, కొవ్వాడ పంచాయతీ

అన్యాయంగా తొలగించేశారు



మా అన్నయ్య సూరాడ రాముడు ఉన్నంత వరకు సొసైటీ సంఘం సక్రమంగా ఉండేది. అన్నయ్య ఇటీవల చనిపోయారు. ప్రస్తుతం ఎవరు నడిపిస్తున్నారో తెలియదు. చాలా మంది ఓట్లు తొలగించేసినట్లు చెబుతున్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతే మత్స్యకార బీమా రూ.10 లక్షలు వారికి రాదు.

– సూరాడ లక్ష్మణ, మత్స్యకారుడు, కొవ్వాడ పంచాయతీ

అభ్యంతరాలు కోరాం..



ఎన్నికల ప్రక్రియపై గత నెల 27న అభ్యంతరాలు తెలియజేయమని సభ్యులకు తెలియజేశాం. జనవరి 3, 10, 13వ తేదీల్లో కొత్తగా సభ్యుల చేర్పులు, మార్పులపై అడిగినా ఎవరూ స్పందించ లేదు. అందుకే ఈ నెల 17వ తేదిన 665 మందితో తుది జాబితా ప్రకటించాం. 23వ తేదీన వచ్చి జాబితాలో 50మంది సభ్యుల పేర్లు గల్లంతైనట్లు ఫిర్యాదు చేశారు. గడువుకు ముందే తెలియజేసి ఉంటే సరిచేసే వాళ్లం.

– కె.గంగాధరరావు, రణస్థలం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి

కలెక్టర్‌కు ఎస్పీ అభినందనలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఓటరు నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పని తీరు కనబరిచి రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆదివారం ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను అభినందిస్తున్న ఎస్పీ

వృద్ధులకు వస్త్రాల వితరణ

శ్రీకాకుళం: నగరంలోని గొంటివీధిలో నిరాశ్రయుల భవనంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ ఆదివారం వృద్ధులు, మహిళలు, చిన్నారులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.నారాయణరావు, విశ్వనాథం, వేణుగోపాల్, శివతేజ, కృష్ణప్రసాద్, వెంకటరావు, శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నకు తలపాగా



మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామికి తలపాగా నేసే కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. నగరంలోని ఫాజుల్‌బాగ్‌పేటలోని దేవాంగుల వీధిలో తలపాగా తయారు చేసేందుకు ముహూర్తం నిర్ణయించి మొదటగా సరి ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో పెద్దఎత్తున దేవాంగులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం కల్చరల్

జయహో జగన్నాథ..



జీవులందరి ముక్తి కోసమే భగవంతుడు అనేక అవతారాలు ధరించారని ఇస్కాన్ మందిరం ప్రతినిధి లక్ష్మీపతి గౌడ్ అన్నారు. పొన్నాడ బ్రిడ్జి వద్ద ఇస్కాన్ జగన్నాథ స్వామి మందిరంలో ఆదివారం భజనలు, ప్రవచనాలు జరిగాయి. అనంతరం 300 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

– శ్రీకాకుళం కల్చరల్

మొక్కుబడిగా అమలు



ఇసుక తరలిస్తున్న లారీలు, ట్రాక్టర్లు తొట్టెలను టార్పాలిన్లతో కప్పాలనే నిబంధనను కొందరు మొక్కుబడిగా అమలు చేస్తున్నారు. దీంతో వెనుక ప్రయాణిస్తున్న వారి కంట్లో ఇసుక పడుతోంది. దీనికారణంగా కొన్నిసార్లు ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలు పక్కాగా అమలయ్యేలా అధికారులు దృష్టిపెట్టాలని పలువురు కోరుతున్నారు.

– ఎచ్చెర్ల క్యాంపస్

సాయికోటికి పోటెత్తిన భక్తజనం



46 అడుగుల నాగసాయి ఆలయం ప్రాగంణంలో భక్తులు



సత్యవ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని ఆనందపురంలో షిరిడీ సాయి బాబా, వంద అడుగుల ఎత్తుగల వెంకట సాయికోటి మహాస్థూపం 23వ వార్షికోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. సుమారు లక్ష మంది భక్తులు హాజరయ్యారు. గురువులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో సాయి నామ స్మరణ పుస్తకాలు, సత్యవ్రతాలు, హోమాలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రణస్థలం సీఐ అదాం, ఎస్‌ఐ వై.మధుసూదనరావు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాత మక్క వెంకటసాయి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, బూరాడ వెంకటరమణ, పైల విష్ణుమూర్తి, వజ్జిపత్తి రఘురాం, టంకాల మౌళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సాయినామ పుస్తకం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

మువ్వన్నెల రెపరెపలు

గణతంత్ర వేడుకలు సందర్భంగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన వక్తలు.. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ:శ్రీకాకుళంలోని శర్వాణి విద్యాలయంలో..



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో..



జి.సిగడాం: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో..



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయంలో..



శ్రీకాకుళం అర్బన్: ఐసీడీఎస్ కార్యాలయంలో..



శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో..



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్లో..



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో..



శ్రీకాకుళం కల్చరల్:తెలుగు బాప్టిస్టు చర్చి వద్ద..



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ఎంపీడీవో కార్యాలయంలో..



జి.సిగడాం : కొత్తపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో..



శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



శ్రీకాకుళం క్రైమ్: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం న్యూకాలనీ:బీజేపీ కార్యాలయం వద్ద..



ఎచ్చెర్ల క్యాంపస్: అరిణాంఅక్కివలసలోని నాగార్జున అగ్రికెం పరిశ్రమలో..



శ్రీకాకుళం అర్బన్: డీసీసీబీ బ్యాంక్ ఆవరణలో..



ఎచ్చెర్ల:లావేరు గ్రంథాలయంలో..



శ్రీకాకుళం అర్బన్:శాంతినగర్ కాలనీలోని స్మృతివనంలో..



శ్రీకాకుళం క్రైమ్: జెండా ఆవిష్కరిస్తున్న విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు



శ్రీకాకుళం న్యూకాలనీ:జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు, క్రీడాకారులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో..



శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం కల్చరల్: మాజీసైనికుల కార్యాలయం వద్ద..



శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి ఆదిత్య ఆర్చరీలో..



శ్రీకాకుళం రూరల్: జెమ్స్ ఆస్పత్రి ఆవరణలో..



కొయ్యాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో..

శ్రీకాకుళం కల్చరల్: జామీయా మసీదు వద్ద జెండా ఆవిష్కరణ

గార: శ్రీకూర్మంలో రిపబ్లిక్ డే వేడుకలు

గార: జిల్లా కారాగారంలో జెండా ఆవిష్కరణ

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో మాజీ సైనికోద్యోగుల బైక్ ర్యాలీ

శ్రీకాకుళం అర్బన్:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..

ఎచ్చెర్ల: లావేరు మండల బయ్యన్నపేట పాఠశాలలలో..